18 వ వసంతంలోకి
# సూర్య
## అన్నమయ్య
బుధవారం 12 మార్చి 2025 : పేజీలు 8

## నేడు నిరుద్యోగులకు జాబ్ మేళా



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నేడు రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలతో కూడిన జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో అనేకమంది యువత ఉద్యోగాలు లేక గల్ఫ్ బాట పడుతున్న సమయాన తన వంతు సహాయంగా ఒక నియోజకవర్గ నాయకునిగా, యువతకు చేయూత అందించాలని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. దాదాపు 1000 కి పైగా ఉద్యోగాలు ఈ జాబ్ మేళాలో కేటాయించినట్లు ఆయన తెలియజేశారు. ఆసక్తి గలవారు ఉదయం 9 గంటల నుండి మొదలయ్యే జాబ్ మేళాకు హాజరై వారి అర్హతలను బట్టి ఉద్యోగాలను పొందవచ్చని ఆయన తెలియజేశారు. ఎందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా రైల్వే కోడూరు నియోజవర్గానికి సంబంధించి యువతకు గానీ, రైతులకు కానీ, ప్రజలకు కానీ తన వంతు సహాయం ఎల్లప్పుడూ చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చిత్తశుద్ధితో చేస్తున్న సేవలకు తోడు చంద్రన్న సైనికుడిగా తాను కూడా తన వంతు సహాయం చేస్తూ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.



# బేరం కుదిరిందా!

**-60 సెంట్లు రెండు కోట్లకు బేరం,,,**

**-ఇప్పటికే కోట్ల రూపాయల భూములు పరాధీనం,,,**

**-ఎవరి సొత్తు ఎవరు బేరం ఆడుతున్నారో!**

**-అధికారులు స్పందించకపోతే అదోగతి పాలే,,**

**-జడ్.హెచ్.డి.సి భూముల స్వాహాకు రంగం సిద్ధం,,**

**-కేటాయింపు ఒకరికి,, ఆదాయం మరొకరికి,,**




కోళ్ల ఫారాలు కాస్త బంగారు గనులయ్యాయి. పౌల్ట్రీ కాలనీ కాస్త ప్రస్తుతం కబ్జాలకు గురై భారీ రియల్ ఎస్టేట్ వెంచర్‌ను తలపిస్తుంది. ఎస్సీ నిరుద్యోగులకు కేటాయించిన భూముల్లో రాబందులు ప్రవేశించి భూమిని స్వాహా చేసేందుకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం హెూరాహెూరీగా బేరసారాలు సాగుతున్నాయి. ఇప్పటికే అనేక స్థలాలు క్రయవిక్రయాలు జరిగిపోయాయి. ఇప్పుడు కోట్ల రూపాయలు విలువ చేసే భూములకు రెక్కలు వచ్చి కోట్ల

మిగతా 2లో

## జిల్లాలో పర్యాటక ప్రాజెక్టులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, వాటికి సంబంధించిన రహదారుల నిర్మాణం, పర్యాటక ప్రాజెక్టులకు భూమి కేటాయింపు, ఒక జిల్లా ఒక పర్యాటక ప్రాజెక్టు కింద జిల్లాలో

2 లో



## ఫేజు పోరా... అధికార పోరా?

**-జగన్నాటకాలు ప్రజలందరికీ తెలుసు**

**-ఉద్యోగాల కల్పవృక్షం చంద్రబాబే యువత భవిత నారా లోకేష్ తోనే సాధ్యం**

**-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**




2 లో

## జిల్లాలో పర్యాటక ప్రాజెక్టులను పూర్తి చేయాలి


**(మొదటి పేజీ తరువాయి)**చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులు, హార్స్లీ హిల్స్ లో చేపట్టబోయే టెంట్ సిటీ ప్రాజెక్టు, అన్నమాచార్యుల వారి గురించి మరియు అన్నమాచార్య కీర్తనలను ప్రచారం చేయడం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ముఖ్యమైన పర్యాటక కేంద్రాలకు రహదారుల నిర్మాణం త్వరగా పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. గిరిజన కార్పొరేషన్ వారు అరకు కాఫీ కోసం అడిగిన స్థలాన్ని కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మదనపల్లె సబ్ కలెక్టర్ను ఆదేశించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాజెక్ట్ కింద అన్నమయ్య జిల్లాలో చేపట్టనున్న ప్రాజెక్టులకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. అన్నమాచార్యులు వారి కీర్తనలను ప్రచారం చేసేందుకు టిటిడి వారితో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. హార్సిలీ హిల్స్లో నిర్మించబోతున్న టెంట్ సిటి పై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా డిఎఫ్ఓ, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, రాయచోటి, మదనపల్లె, బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సిద్దవటం మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగు సలహాలు సూచనలు అందించారు మండలంలోని పెద్దపల్లి, భాకరాపేట, శివునిపల్లి, తదితర గ్రామాల్లో మంగళవారం శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో శానిటేషన్ పై అవగాహన కల్పిస్తూ సలహాలు సూచనలు అందించామని ఎండి చెత్త పొడి చెత్త, వేరువేరుగా చేసి ప్రతిరోజు గ్రామాలకు వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలో వేసేందుకు హరిత రాయబారులకు చెత్త అందించాలని పారిశుద్ధం నిలువ లేకుండా గ్రామ మహిళా సర్పంచ్ తుర్ర చిన్నక్క ఆధ్వర్యంలో గట్టి చర్యలు తీసుకొని పనులు చేపట్టామని, విద్యుత్ దీపాల సమస్యలు ఉంటే ప్రజలు తెలియజేసి సమస్య పరిష్కారం చేసుకోవాలని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై గుంతలు ఉన్నచోట గ్రాఫిక్ తరలించి సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రతి ఒక్కరు గ్రామాలు శుభ్రంగా పెట్టుకోవాలని అన్నారు.



# ఫీజు పోరా.... అధికార పోరా?




**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వైసిపి పార్టీ చేస్తున్నది యువత కోసం ఫీజు పోరా లేక యువతను అడ్డం పెట్టుకొని అధికార పోరా అని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారంస్థానిక రాజంపేట పట్టణంలోని పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్తో కలిసి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్లుగా జగన్ నాటకాలు ప్రజలందరూ చూశారని, అందుకే దారుణఓటమిని రుచి చూపించారని, మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో కూడా వైసీపీకి పోటీ చేసేందుకు కూడా ధైర్యం లేదని, ఆ ఎన్నికల్లో కూడా టిడిపికి పట్టభద్రులు, టీచర్లు మద్దతుగా నిలిచి విజయం అందించారని, ప్రభుత్వ గెలుపును ఓర్వలేక కొత్త నాటకానికి వైసీపీ తెరతిస్తుందని వారు ఎద్దేవా చేశారు. 4,271 కోట్లు ఫీజు,వసతి దీవెన బకాయిలు పెట్టింది జగన్ రెడ్డి ప్రభుత్వమే అని, 2014 -2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు మెంబర్స్మెంట్ ఇచ్చారు,దాన్ని జగన్ 9 లక్షల మందికి కుదించి ఏడు లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేశారు.ఆరు లక్షల మందికీ చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా దాన్ని జగన్ ప్రభుత్వం రద్దుచేసి యువతకు ద్రోహం చేశారు. 2,30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ,ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్,మెగా డీఎస్సీ హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పారు. కమీషన్ల కక్కుతి కోసం పరిశ్రమలపై దాడి చేసి జగన్ ప్రభుత్వం పెట్టుబడులన్నీ పరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచింది. జగన్ రెడ్డి బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సప్లై నిధులు ఒక లక్ష కోట్లు దారి మళ్లించి స్వయం ఉపాధి పథకాలు నీరు కార్చారు.రాజకీయ స్వార్థం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లపై దుష్ప్రచారం చేసి వాటిని సర్వనాశనం చేసి నిరుద్యోగం పెంచారు.కేంద్ర ప్రభుత్వం ఫిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం పట్టబద్రలో నిరుద్యోగం 24% జగన్ పాలనలో పెరిగి దేశంలో ఏపీ మొదటి స్థానం చేరింది. ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యల పాలయ్యారు. గంజాయి,డ్రగ్స్ తో జగన్ పాలనలో యువత భవిత నాశనమైంది.2014 2019 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ,ప్రైవేటు రంగంలో 12 లక్షల ఉద్యోగాలు ఉపాధి కల్పించారు. 2014లో ఆంధ్రప్రదేశ్ ఐటిలో 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండగా 2019 నాటికి ఐటి మంత్రి నారా లోకేష్ గారు 35 వేలకు పెంచారు.సైబరాబాద్ లో ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల యువతకు 30 లక్షల ఉద్యోగాలు ఉపాధి లభించింది. 16,347 ఉపాధ్యాయ నియామకాలు జూన్లోపు చేస్తామని ఇప్పటికే నారా లోకేష్ ప్రకటించారు. 600 పోలీస్ నియామకాలు చేయబోతున్నారు. గడిచిన తొమ్మిది నెలల్లోనే 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారు.నాలుగు లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి జరుగుతుంది. నైపుణ్య జననకు ఇన్ఫోసిస్ తో ఒప్పందం జరిగింది. 2 లక్షల మందికి విదేశాలలో ఉద్యోగాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నది. యువపోరు పేరుతో మరోసారి యువతను మోసంచేసే జగన్ రెడ్డి మరోసారి జగన్నాటకం ఆడుతున్నారు. ఉద్యోగాల కల్పన చంద్రబాబుకే సాధ్యం,యువత భవిత నారా లోకేష్ తోనే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు శివప్రసాద్,నియోజకవర్గ నాయకులు ముబిసిర్ తదితరులు పాల్గొన్నారు.

# బేరం కుదిరిందా!

**(మొదటి పేజీ తరువాయి)రూపాయలకు అమ్మేందుకు ఒప్పందం కూడా కుదిరిపోయిందని సమాచారం. అయితే ఎస్సీ నిరుద్యోగులకు కేటాయించిన భూములను ఇతర వ్యక్తులు ఎలా అమ్ముతున్నారు, ఎందుకు అమ్ముతున్నారు, దీని వెనక ఉన్న బాగోతం ఏంటో తెలుసుకోవాలంటే మదన గోపాలపురం పౌల్ట్రీ కాలనీనిత సందర్శిస్తే అక్కడ ఉన్న విషయాలు అబ్బుర పరుస్తాయి.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం తాళ్లపాక గ్రామం సర్వేనెంబర్, 11 71లో జెడ్హెచ్డిసి ఆధ్వర్యంలో దళితులకు 1986లో 30 మంది ఎస్సీ నిరుద్యోగులకు వ్యాపార నిమిత్తం కోళ్ల ఫారం లు మంజూరు చేశారు. అయితే చాలావరకు కాలక్రమమైన సంబంధిత లబ్ధిదారులు పౌల్ట్రీ పరిశ్రమలు నడుపుకోలేక ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడంతో ఇక్కడ పౌల్ట్రీ పరిశ్రమలు మూతబడినాయి. వాటి స్థానంలో ఇక్కడ ఉన్న కొందరు బ్రతుకుతెరువు నిమిత్తం చిన్న చిన్న వ్యాపారాలు కొనసాగిస్తూ ఉన్నారు. అయితే ప్రస్తుతం ఈ ప్రాంతంలో అభివృద్ధి భారీగా జరిగి ఉండడం, రాజంపేట విస్తరణ భారీగా జరుగుతుండడం తో ఇక్కడ ఉన్న జెడ్ హెచ్ డి సి ఇచ్చిన స్థలాలకు ఎక్కువగా వ్యాల్యూ ఉండడంతో కాళీ జాగా కనిపిస్తే చాలు స్వాహా చేసే కొందరు కళ్ళు వీటిపై పడ్డాయి. జెడ్ హెచ్ డి సి భూములను కబ్జా చేసి కొందరు అధికారులను గుప్పెట్లో పెట్టుకొని నకిలీ పత్రాలతోనే కోట్ల రూపాయల భూములను స్వాహా చేసేస్తున్నారు. అయితే లబ్ధిదారులు రెవెన్యూ అధికారులకు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయవలసిందిగా అనేకమార్లు కోరినా, ఇంతవరకు జెడ్హెచ్డిసి స్థలములకు హద్దులు ఏర్పాటు చేయకపోగా పలుకుబడిగల పెద్దలకు జెడ్ హెచ్డి స్థలములలో ఇల్లు కట్టుకోవడానికి సహకరిస్తున్నారని, ఇప్పటికే అనేకమంది ఇల్లు కూడా నిర్మించుకొని ఇతరులకు అమ్మేశారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇలా పేదవారికి సహకరించవలసిన రెవెన్యూ అధికారులు అక్రమ మార్గంలో ఇతరులకు సహకరించి వాటి లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నారనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పక్కన ఉన్న ఖాళీ స్థలములో గుడి నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు తొమ్మిది సెంట్లు స్థలమును మంజూరు చేస్తే, ప్రస్తుతం ఆ స్థలము కూడా మరొకరు చేతిలోకి వెళ్లిందని, అక్కడ గుడిని నిర్మించకుండా జడ్.హెచ్.డి.సి స్థలాల సమీపంలో నిర్మిస్తున్నరని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. లబ్ధిదారులు ఎంతమంది అధికారులకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేక పోవడం తో దీనిని అలుసుగా తీసుకొని భూ కబ్జాదారులు చెలరేగిపోతున్నారు ,ఈ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజా నిజాలు బయటకు తీసి బాధితులకు న్యాయం జరిగేలా చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జెడ్హెచ్డిసి భూములను కాపాడగలరని అధికారులను పలువురు పేదలు వేడుకుంటున్నారు.

**60 సెంట్లు రెండు కోట్లకి బేరమా?**

ఎస్సీ నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జెడ్ హెచ్ డి సి పౌల్ట్రీ పరిశ్రమను ఏర్పాటు చేసి వారికి జీవనోపాధి కోసం భూములను ఇస్తే, ప్రస్తుతం కోళ్లకు బదులు ఆ భూముల్లో రాబందులు తిరుగుతున్నాయి అని ఎలా ఎవరికి నచ్చినట్లు వాళ్ళు దోచుకుంటూ ప్రభుత్వానికి సంబంధించిన జెడ్హెచ్డిసి భూములను అమ్ముకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల 60 సెంట్లు భూమిని రెండు కోట్లకు బేరం పెట్టారంటే మరి ఇక్కడ భూముల రేట్లు ఎలాగ ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ ఇంత విలువ ఉండబట్టే పెద్ద పెద్ద వారు అధికారులు లొంగదీసుకుని అడ్డదారిలో ఈ భూములు స్వాహాకు ప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే ఇంత విలువైన భూమి అన్యక్రాంతం అవుతుంటే మరి స్పందించాల్సిన సంబంధిత శాఖ అధికారులు కానీ, రెవిన్యూ శాఖ అధికారులు కానీ మిన్న కుండి చోద్యం చూస్తూ ఉండడం గమనార్హం. మరి చూడాలి చాప కింద నీరుల జడ్.హెచ్.డి.సి భూములను స్వాహా చేసేందుకు లోలోపల జరుగుతున్న ప్రయత్నాలను అధికారులు స్పందించి అడ్డుకుంటారో లేక విలువైన భూములు కదా పెద్దలకు కట్టబెడితే బాగుంటుందని సర్దుకుంటారో చూడాలి,,

**ఎస్సీ కార్పొరేషన్ ఏం చేస్తుందో?**

ఎస్సీలకు సంబంధించిన జడ్.హెచ్.డి.సి భూములు అన్యాక్రాంతమవుతుంటే మరి ఎస్సీ కార్పొరేషన్ ఏం చేస్తుందో అని అనుమానం. అయితే గతంలో అందుకు సంబంధించిన అధికారులు ఆ ప్రాంతానికి వచ్చి సర్వేలు నిర్వహించి వెళ్లిన ఎస్సీలకు న్యాయం జరగలేదు కానీ ఇక్కడ ఉన్న కొంతమంది పెద్దలు మాత్రం బాగానే లాభపడ్డారనే మాటలు జోరుగా వినిపిస్తున్నాయి. దాదాపు పది ఎకరాల భూమి విలువ ప్రస్తుతం దాదాపు తక్కువలో తక్కువ 30 కోట్ల విలువచేసే అవకాశం ఉంది. మరి ఇంత విలువైన భూమిని, లబ్ధిదారులు ఉపయోగించుకోకపోతే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి కానీ అన్యక్రాంతమవుతూ ఇతరులకు ఆదాయ మార్గంగా మారి వారు కోటీశ్వరులు అవుతుంటే మరి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పౌల్ట్రీ పరిశ్రమకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన జడ్.హెచ్డీసీ భూములకు హద్దులు నిర్ణయించి అన్ని ప్రాంతం కాకుండా కాపాడాలని, అలాగే ఇక్కడ నిజాయితీగా పట్టాలు పొందిన వారికి ఆక్రమణకు గురైన వారి స్థలాలను అప్పగించేలా చర్యలు చేపట్టాలని పలువురు బాధితులు కోరుతున్నారు.



# ఏపిలో ఎస్సీ,ఎస్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి

- వాటికి ప్రత్యేకంగా డిఎస్పీలను నియమించాలి - బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక పోలీస్ స్టేషన్లకు డిఎస్పీలను నియమించాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని బహుజన సేన ముఖ్య కార్యవర్గ సమావేశం ఎన్టీఆర్ సర్కిల్ నందు ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన శ్రీచందు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కేసుల సత్వర పరిష్కారం కొరకు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను గౌరవిస్తూ ఏపిలో 2014లో ఎస్సీ ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని బలపరిచే విధంగా పోలీసు వ్యవస్థలో ప్రత్యేకంగా ఎస్సీ,ఎస్టీ సెల్ ను ఏర్పాటు చేసి,ప్రత్యేక డిఎస్పీలను నియమించారన్నారు.ఈ ప్రత్యేక సెల్ వల్ల బాధితులకు విచారణ సమయంలో రక్షణ, ముద్దాయిలను అరెస్టు చూపడం,చార్జిషీట్ దాఖలు చేయడం వల్ల సత్వర న్యాయం జరగడం వల్ల బాధిత వర్గాలకు ఎస్సీ,ఎస్టీ సెల్ ఎంతగానో ఉపయోగపడిందన్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల ముందే 2024లో 98 మంది ఎస్సీ,ఎస్టీ,సెల్ డిఎస్పిలను రద్దు చేసి,బాధిత వర్గాలకు తీరని అన్యాయం చేశారు.దీని ప్రభావం జనరల్ కేసులను విచారించే డిఎస్పీపై పడడంతో ఎస్సీ,ఎస్టీ కేసుల ప్రాధాన్యత తగ్గడంతో పాటు విచారణ జాప్యం అవ్వడంతో చాలా కేసులు పెండింగులో పడ్డాయన్నారు.దీని వల్ల ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉద్దేశం నీరు గారిపోవడంతో,బాధిత వర్గాలైన ఎస్సీ,ఎస్టీ సమాజం ఎంతో నష్టపోతుందని వాపోయారు.సత్వరమే ఎస్సీ,ఎస్టీ సెల్ లో డిఎస్పీలకు పోస్టింగులు ఇచ్చి నియమించాలని డిమాండ్ చేశారు.ఇందు కోసం మార్చి 24న రాష్ట్ర రాజధాని విజయవాడ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి ఎస్సీ,ఎస్టీ ప్రజాసంఘాలు, అంబేద్కర్ వాదులు, విద్యార్థులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు.అనంతరం ఛలో విజయవాడ మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బహుజనసేన వ్యవస్థాపక నాయకులు పి.జయశంకర్, శ్రీరాములు,లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర యాదవ్,హరి,లారా,నూర్ ఆలాం,ఎస్టీ నాయకులు రూపక్ నాయక్,మేరీ,లక్ష్మి,జెన్నీత్,షాలేం తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర భారతిని యదావిధిగా కొనసాగించాలి

- వెలుగు మండల సమాఖ్య కార్యాలయం వద్ద గ్రూపు సభ్యుల ధర్నా - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలం బడికాయలపల్లి -4 గ్రామ సమాఖ్య సంఘమిత్ర భారతి పేరును ఆన్ లైనులో తొలగించిన వెలుగు మండల సమాఖ్య అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సంఘమిత్రగా భారతిని యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషా,జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం సమాఖ్య సభ్యులతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంఘమిత్రగా భారతిని కొనసాగించాలని కోరుతూ వెలుగు మండల సమాఖ్య కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011లో సమాఖ్య మినిట్స్ తీర్మానం ప్రకారం సంఘమిత్రగా భారతి ఎన్నుకున్నారని తెలిపారు.అప్పటి నుంచి సంఘమిత్రగా విధులు నిర్వహిస్తున్న భారతి పేరును అకారణంగా అప్పటి ఏపిఎం ఆన్ లైనులో పేరు తొలగించారని ఆరోపించారు. గ్రూపు సభ్యుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండాసంఘమిత్రభారతిని తొలగించామనిచెప్పడంఅన్యాయమన్నారు. సంఘమిత్రకు జరిగిన అన్యాయంపై న్యాయం స్థానాన్ని ఆశ్రయిస్తే యదావిధిగా కొనసాగించాలని అంటే కోర్టు ఆదేశాలను కూడా వెలుగు మండల సమాఖ్య అధికారులు భేఖాతరు చేస్తున్నారని విమర్శించారు.జిల్లా పీడీ,కలెక్టర్ చొరవ చూపి సంఘమిత్ర భారతికి జరిగిన అన్యాయం సమగ్ర విచారణ జరిపి సంఘమిత్రగా భారతినే కొన సాగించాలని లేనిపక్షంలో గ్రూపు సభ్యులతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలోఏఐటీయూసీ మండలవర్కింగ్‌ప్రెసిడెంట్,బాలకృష్ణ, గఫూర్, అధికసంఖ్యలోసమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచండి


అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు 27,000 వేల మంది ఉన్నారని చాలీచాలని వేతనాలతో పనిచేసున్నారని వాళ్లకు వేతనాలు పెంచి ఇవ్వాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం అసెంబ్లీలో కార్మికుల పట్ల తమ వాణిని వివరించారు.పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాలు తొలగించడం, మురికి కాలువల పూడికలు తీయడం, ప్రధాన రహదారులు వీధులు ఊడ్చడం, ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడం, వీధిలైట్లు వెలిగించడం, నీటి సరఫరా లాంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సౌకర్యాలకు పని చేస్తూ చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడుముఖ్యమంత్రి అవుతారని తమ సమస్యలు తొలగిపోతా యని వారు ఎంతో ఆశగా ఎదురుచూ స్తున్నారని ఈ క్రమంలోపట్టణాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రధాన కారణం పంచాయతీ కార్మికులేననివారికష్టాన్ని గుర్తించి సంబంధిత మంత్రి సమస్యను స్పందించి వేతనాలు పెంచి పంచాయతీ, పారిశుద్ధ కార్మికులకు న్యాయంచేయాలని, కార్మికుల పట్ల తనకున్న అభిమానాన్ని తన బాణిని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో వినిపించారు.

# దాడులు,దౌర్జన్యాలు ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం కాదు

- టిడిపి యువనాయకులు జునైద్ అక్బరీ హితవు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** దాడులు,దౌర్జన్యాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని మదనపల్లి ఎమ్మెల్యే తనయుడు,టిడిపి యువనాయకులు జునైద్ అక్బరీ పేర్కొన్నారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ కారును దగ్ధం చేశారు.ఈ విషయం తెలిసిన వెంటనే మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా ఆదేశాల మేరకు తెలుగుదేశం యువ నాయకుడు జునైద్ అక్బరీ రామసముద్రంలోని విజయ్ గౌడ్ నివాసానికి వెళ్లి సంఘటనను పరి శీలించి విషయాలను తెలుసుకొని త్వరలో ఎమ్మెల్యే వచ్చి మాట్లాడి ఎవరైతే ఈ ఘాతుకానికి పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.ఏదైనా ఉంటే నేరుగా మాట్లాడాలని,ఇలాంటి ఘటనలకు పాల్పడడం పిరికిపందల చర్యగా ఆయన పేర్కొన్నారు. కూటమినాయకులమౌనాన్ని చేతకానితనంగా భావించొద్దని,ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# వన్యప్రాణుల దాహార్తి కోసం నీటి సదుపాయాలు ఏర్పాటు

సిద్దవటం రేంజర్ కళావతి

**సిద్దవటం మేజర్ న్యూస్ :** వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని సిద్దవటం రేంజిలోని అటవీ పరిసరాల్లో వన్యప్రాణులకు, అడవి జంతువులు తాగునీటి సౌకర్యాలను కల్పించామని రేజంర్ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో వన్యప్రాణులు, అడవి జంతువులు తాగునీటి కోసం గ్రామాల్లోకి రాకుండా కడప డిఎఫ్‌ఎ వినీత్ కుమార్ అదేశాల మేరకు అటవీ ప్రాంతాల్లోని సాసర్ పీట్లతో పాటుగా, పలు నీటి కుంటల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపి వన్యప్రాణులకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. గ్రామాల్లోకి వన్యప్రాణులు, అడవి జంతువులు వస్తే ప్రజలు వాటికి ఎలాంటి ప్రాణ హాని తలపెట్టవద్దన్నారు. గ్రామాల్లో అడవి జంతువులు వస్తే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. అడవి జంవుతులకు హాని తలపెట్టినట్లయితే చట్టపమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## పేరు మార్పు

కొమ్మన భాస్కర్ (పాత పేరు) తండ్రి కొమ్మన వెంకటసుబ్బారెడ్డి, అడ్రస్, డోర్ నెంబర్‌బీ 3-90, చొప్ప వారి పల్లి, నాగవరం, చిట్వేలు (మండలం), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్ కోడ్ 516110 . అను నా యొక్క పేరును కొమ్మన భాస్కర్ రెడ్డి (కొత్త పేరు)గా మార్చుకోవడం జరిగింది. కావున గమనించగలరు.

# ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించని కూటమి ప్రభుత్వం




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు అబద్ధపు హామీలిచ్చి అధికారం చేపట్టిన తరువాత యువతను, నిరుద్యోగులను, విద్యార్థులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ భృతి,ఫీజు రీయంబర్స్ మెంట్, మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఉపసంహారణ అంశాలపై ఈ నెల 12న యువత పోరు పేరిట శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నా మన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలన్న ఉద్దేశ్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని ,ఆ పథకాన్ని వారి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమర్ధ వంతంగా అమలు చేశారని ఆయన గుర్తు చేశారు.గత జగన్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని, అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన,నాడు నేడు పథకాలను పెట్టారన్నారు.కానీ నేడు ఫీజు రీయంబర్స్ మెంట్ కు ఈ ప్రభుత్వం సక్రమంగా నిధులు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ 4 వేల కోట్లు ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. ఎన్నికల సమయంలో జాబు కావాలంటే బాబు రావాలన్నారు. ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు, పరిశ్రమలు తీసుకువస్తామని చెప్పారన్నారు. వర్క్ ఫ్రమ్ హెూం కోసం హైటెక్ టవర్లు కడతామని చెప్పారన్నారు. మెగా డిఎస్సీ పై సాకులు చూపుతూ కాలయాపన చేస్తున్నాంన్నారు.నిరుద్యోగులకు నెలకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి హామీ అమలు చేయాలంటే ఏడాదికి రూ 7200 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది, కానీ బడ్జెట్ లో కేటాయింపులను కూటమి ప్రభుత్వం చేయలేదన్నారు. నిరుద్యోగ యువతకు 10 నెలలకు బాకీ పడ్డ రూ 30 వేల భృతిని తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు.తల్లికి వందనానికి (అమ్మఒడి) ఎగనామం పెట్టారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో వైద్య విద్యార్థుల భవిష్యత్ కోసం ఒకొక్కటి రూ వెయ్యి కోట్ల చొప్పున 17 మెడికల్ కళాశాలకు రూ 17 వేల కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. నూతన మెడికల్ కళాశాలల నిర్మాణాలలో యాభై శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్నాయని, వాటి ప్రయివేటీ కరణ చేస్తుండడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వైద్య విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపైన, ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా మేధావులు, విద్యా వంతులు,ప్రజలు గళమెత్తి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల న్నారు.కూటమి ప్రభుత్వం పది నెలల పాలనలో కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్నవాటిని తొలగిస్తున్నారని ఆయనధ్వజమెత్తారు.వాలంటీర్లు, చిరుద్యోగులను తొలగిస్తున్నారని, ఆప్కాస్ రద్దుకు చర్యలుచేపట్టడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందన్నారు. ఈ నెల 12 న బుధవారం యువత పోరు కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసు వారి నిబంధనల మేరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టి, కలెక్టర్ కు వినతి పత్రం అందచేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

- ✔ పది నెలల్లో ఒక్క జాబు కూడా ఇవ్వలేదు
- ✔ మెగా డిఎస్సీపై సాకులు చూపుతూ కాలయాపన చేస్తున్నారు
- ✔ ఉద్యోగాల కోసం వేలాది మంది ఎదురు చూపులు
- ✔ వాలంటీర్లు,చిరుద్యోగుల పొట్టకొట్టిన ప్రభుత్వం
- ✔ పోలీసు నిబంధనలమేరకు, శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- ✔ వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

# సమగ్ర విచారణ జరిపిస్తే దోషులు ఎవరో తేలుతుంది

## అధికారుల తీరు బాధాకరం – పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్న్యూస్ :** రాయచోటి ఘటనలో సమగ్ర విచారణ జరిపిస్తే దోషులు ఎవరో తేలుతుందని, తప్పు చేయని వారి పట్ల అధికారులు తీరు బాధాకరమని బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. మంగళవారంరాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీన రాయచోటిలోనూ వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా జరిగిన సంఘటన పైన జ్యుడీషియల్ ఎంక్వైరీ వేసి దోషుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే ఈ సంఘటన జరిగినప్పుడు జిల్లా ఎస్పీ సమక్షంలోనే స్థానికంగా ఉన్న ఎస్ఐ నరసింహారెడ్డి మదనపల్లి డిఎస్పి ప్రకాష్ స్థానిక సీఐ వీళ్ళు ముగ్గురు పరుష పదజాలంతో హిందువులు పైన ముఖ్యంగా మహిళలు స్వామివారికి టెంకాయ కుంకుమ ఇచ్చే వారి పైన పరుష పదజాలంతో మాట్లాడుతూ వారందరినీ పైన లాఠీచార్జ్ చేయడం జరిగిందనీ , లాఠీ ఛార్జ్ చేసిన తర్వాత స్థానిక ఎస్ఐ నరసింహారెడ్డి హిందూ సంస్థలైన ఆర్ఎస్ఎస్ విహెచ్పి పేర్లు పెడుతూ వారికి సంబంధించిన కార్యకర్తలు నా పైన కాలు పెట్టి గొంతు నిలిమి చంపబోయారనే కంప్లైంట్ ఇవ్వడం జరిగిందనీ, ఇది సత్య దూరమైన ఆరోపణ మీ దగ్గర దానికి సంబంధించిన ఏదైనా వీడియో ఉంటే బయటపెట్టాలని తెలియజేశారు. ఇది కేవలం హిందూ సంస్థల పైన ద్వేషంతో వారు వ్యవహరించినట్టు అనిపిస్తున్నదనీ,కావున ఈ సందర్భంగా హిందువుల పైన పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలనీ, అలాగే దీనికి బాధ్యులైనటు వంటి ఎస్ఐ, సీఐ, డీఎస్పీ పైన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో మహిళా కమిషన్ కు మానవ హక్కుల కమిషన్ కు, బీసీ కమిషన్ కు వీరి పైన కంప్లైంట్ బిజెపి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో చేయబోతున్నాము అని అన్నారు. అలాగే ఆలయ భూములకు సంబంధించి అనేక వందల ఎకరాలు అన్యక్రాంతం అయిపోయయని, వాటన్నిటిని కాపాడాలని కోరారు. ముఖ్యంగా పార్వేట ఉత్సవానికి సంబంధించి ఆరు ఎకరాల భూమి ఉంటే ఇప్పుడు రెండు సెంట్లు మాత్రమే మిగిలిందని దానిపైన జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి దేవస్థానికి సంబంధించిన భూములు పైన సమగ్ర సర్వే చేసి దేవాలయ భూముల దేవాలయానికి అప్పగించాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. స్వామి వారి ఊరేగింపు దేశంలో ఏ గుడిలో మొదలైన మంగళ హారతులు మేళతాళాలతోనే స్వామి వారు గుడి నుండి ఊరేగింపుగా బయటకు వచ్చి తిరిగి గుడికి చేరేంతవరకు మంగళ వాయిద్యాలతో నడుస్తుందని, అలా జరగని పక్షంలో అది ఆశుభము అని అన్నారు. కానీ జిల్లా స్థాయి అధికారులుగా ఉండి జైశ్రీరామ్ అని అనకూడదు అని అనడం అనేది చాలా దౌర్భాగ్యమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ,పట్టణఉపాధ్యక్షులురమణారెడ్డి,చిన్నయ్య, తోట నగేష్ ,మండల ఉపాధ్యక్షులుసుబ్రహ్మణ్యంనాయుడు, ఆచారి తదితరులు పాల్గొన్నారు.


# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

## – 19 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం చెన్నైకు చెందిన ఫస్ట్ సోర్స్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.మొదటిగా హెచ్ఆర్ అరుల్,కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు. తరువాత విద్యార్థులకు అప్టిట్యూడ్ రౌండ్ నిర్వహించి 47 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 35 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,చివరిగా ఆన్లైన్ అసెస్మెంట్ నిర్వహించి 19 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికయిన విద్యా ర్థులు కస్టమర్ సర్వీస్ అసోసియేటుగా పనిచేయాల్సి ఉంటుందని వారికి సంవత్సరానికి మూడు నుంచి నాలుగు లక్షల వరకు జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ సోర్స్ హెచ్ ఆర్.అరుల్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.


# వివాహ శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్ బాబు




**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** బుధవారం నాడు వివాహ బంధంతో వైవాహిక జీవితంలోకి అడుగిడుతున్న రాయచోటి మండలం వరిగ బలిజపల్లె వాస్తవ్యులు పల్లెం రామచంద్రయ్య కుమారుడు పల్లెం మురళిని వరిగ బలిజపల్లె లోని వారి నివాసంలో మంగళవారం రోజు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు కలసి అభినందించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసినారు.


# మిట్స్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎన్ఏబిఎల్ అక్రెడిటేషన్ గుర్తింపు

**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లుసమీపంలోనిమదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)కు చెందిన సివిల్ డిపార్టుమెంట్ విభాగానికి నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్ (ఎన్ఏబిఎల్ ) నాలుగేళ్లపాటు అక్రెడిటేషన్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళ వారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక ఎన్ఏబిఎల్ అక్రెడిటేషన్, కళాశాల యొక్క విద్యా మరియు పరిశోధన రంగాల్లో ఉన్నత ప్రమాణాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది.ఈ గుర్తింపు ద్వారా ల్యాబొరేటరీసదుపాయాలు,సాంకేతిక నైపుణ్యాలునాణ్యతానిర్వహణవ్యవస్థలు అత్యున్నత ప్రమాణాలను పాటిస్తు న్నాయని తెలియజేస్తుందన్నారు.ఈగుర్తింపుద్వారాపరిశోధన సామర్థ్యాలను పెంచుకోవ డమేకాకుండా పరిశ్రమలతోభాగస్వామ్యాన్నిమరింతబలోపేతంచేసుకుని,విద్యార్థులుఇతర భాగస్వాములకు మెరుగైనసేవలనుఅందించగలదన్నారు. ఈఘనతనుసాధించడానికి కృషిచేసిన అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులనుకళాశాల కరెస్పాండెంట్డాక్టర్ ఎన్. విజయభాస్కర్చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్డాక్టర్ సి. యువరాజ్, సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్రాయ్అభినందనలు తెలియజేశారు.



# సచివాలయం హెల్త్ సెక్రటరీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి





– ఏపీ గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల ఏఎన్ఎంల సంఘం డిమాండ్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మెడికల్ హెల్త్ డిపార్టుమెంట్‌లో పని చేస్తున్న గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీల (ఏఎన్ఎంల) సమస్యలని సత్వరమే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌కి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ గతంలో అనేకసార్లు మా సమస్యలను అధికారులకు తెలియజేసినప్పటికీ, ఇప్పటి వరకు సరైన పరిష్కారం తీసుకోలేదని,ఈ సమస్యలపై తక్షణమే చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా ఏఎన్ఎంలను పూర్తిగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ పరిధిలోకి చేర్చి,ద్వంద్వ నియంత్రణను రద్దు చేయాలి,ఆన్లైన్ అప్లికేషన్లు తగ్గించి,అదనపు పనుల ఒత్తిడిని తగ్గించాలి, మిగతా శాఖల పనుల నుంచి మినహాయించి,మెడికల్ సంబంధిత పనులు మాత్రమే అప్పగించాలి, ఫీల్డ్ లెవల్ లోనే బయోమెట్రిక్ హాజరును నమోదు చేసే వెసులుబాటు కల్పించాలి,సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు,పీ.హెచ్.సీలో పనిచేసే ఏఎన్ఎంల వేతనంతో సమానంగా చెల్లించాలి,ప్రమోషన్ ఛానల్ ఏర్పాటుచేసి,పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు తక్షణమే పూర్తి చేయాలి,హెల్త్ అసిస్టెంట్లకు అందిస్తున్న అన్ని రకాల అలవెన్సులను ఏఎన్ఎంలకు కూడా వర్తింపజేయాలి,సర్వే పూర్తిగా అమలుచేయడానికి మరికొంత సమయం ఇవ్వాలి తదితర న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలన్నారు.గతంలో అనేక మార్లు ఈ అంశాలపై అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదన్నారు.వెంటనే మాసంఘాన్ని చర్చలకు ఆహ్వానించాల్సిందిగా మనవి చేస్తున్నామన్నారు.మా సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.మార్చి 11 2025 మంగళవారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయడం, మా సమస్యలను స్పష్టం చేసి,ప్రజలకు తెలియజేయడం.మార్చి 17,సోమ వారం ప్రిన్సిపల్ సెక్రటరీని కలుసుకోవడం,మంత్రిని కలిసిన తర్వాత తీసుకున్న నిర్ణయాలని అనుసరించడం,ఏఎన్ఎంల బాధలను వివరించి,పరిష్కారం కోరడం,మార్చి 18 మంగళవారం కమిషనర్‌ను కలుసుకోవడం,కార్యాలయ పరిపాలనలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించడం అధిక పని భారం, అదనపు బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని కోరడం,మార్చి 19, 2025 బుధవారం జిల్లాలనుంచి వచ్చే ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించడం.ధర్నా కోసం తుది ప్రణాళికను రూపొందించడం. ప్రజల్లో, అధికారుల్లో అవగాహన కలిగించడం.మార్చి 20,2025 గురువారం మంగళగిరిలో ధర్నా (కమిషనర్ కార్యాలయం ముందు) న్యాయబద్ధంగా నిరసన తెలియ జేయడం. ప్లకార్డులు, నినాదాలు ద్వారా మా డిమాండ్లను ప్రజలకు తెలియజేయడం.అధికారులకు తుది డిమాండ్ లేఖ సమర్పించడం.ప్రభుత్వం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటించడం తదితర నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మీముందు మా వినతిని మరొకసారి ఉంచుతున్నామని, తక్ష ణమే చర్చలకు ఆహ్వానించి,మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి



– మైనర్లకు వాహనాలు ఇవ్వకండి – ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

– మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇది రోడ్డు భద్రతకు మరియు మీ వ్యక్తిగత భద్రతకు కూడా చాలా ముఖ్యమనిఅన్నమయ్యజిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో, మోటారు వాహనాలను నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అన్నారు.లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధమని మరియు దీనికి జరిమానా ఉంటుందన్నారు.లైసెన్స్ పొందడానికి, మీరు రోడ్డు భద్రతా నియమాలు మరియు డ్రైవింగ్ నైపుణ్యాలపై పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇది రోడ్లపై మీ భద్రతను మరియు ఇతరుల భద్రతను పెంచుతుంద న్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రం. ఇది వివిధ అవసరాల కోసం ఉపయోగ పడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం అంటే మీరు రోడ్డు నియమాలకు కట్టుబడి ఉండాలని మరియు బాధ్యతాయుతంగా డ్రైవ్ చేయాలని అంగీకరించినట్లు అన్నారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపరాదన్నారు. మైనర్లు వాహనం నడపటం వల్ల వారికి, ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. మైనర్లకువాహనంఇచ్చినవారి మీద చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వారిపైచట్ట పరంగాఓచర్యలు తీసుకుంటా మన్నారు.

**తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసిన ఎస్పీ :** లైసెన్సలేని,మైనర్లైన మీ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచాలని, ఎల్లప్పుడూ అన్ని ఆధారాలతో, రక్షణతో, డ్రైవింగ్ చేసేలా పిల్లలకు తెలియజేయాలని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

**నేటి యువతకు ఎస్పీ సందేశం :** రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచుకోవాలని.ఎల్లప్పుడూ రక్షణతో డ్రైవింగ్ చేయాలన్నారు.మైనర్లువాహనం నడుపరాదని. మీ డ్రైవింగ్ లైసెన్సను ఎల్ల ప్పుడూ మీతో ఉంచుకోవాలన్నారు. అందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని. సెల్ ఫోన్ డ్రైవింగ్‌చెయ్యవద్దని.హెల్మెట్,సీట్‌బెల్ట్ తప్పని సరిగాధరించాలని,అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుయువతకు సూచించారు.

# మల్లూరు అమ్మ జాతరకు ప్రతి ఒక్కరు అన్ని విధాల సహకరించండి

– ఎంపీడీవో శేఖర్ నాయక్



**చిన్నమండెం మేజర్ న్యూస్ :** చిన్న మండెం మండలంలోని మల్లూరు కొత్తపల్లి గ్రామాల మధ్య గల మాండవి నది ఒడ్డున వెలసిన మల్లురమ్మ జాతరకు గురువారం రాత్రికి జరుగు జాతరకు మల్లూరు కొత్తపల్లి వండాడి చాకిబండ దేవగుడిపల్లి గ్రామాల్లో గల ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా జాతరలో పాల్గొనాలని పిఓపిఆర్డి శేఖర్ నాయక్ తెలిపారు మల్లూరు మొగుళ్ళు మంగళవారం అన్ని గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు చెప్పుకొని అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు మ జాతరకు చాందిని బండ్లు కట్టు ప్రతి ఒక్కరూ పోలీసుల చట్టాల ప్రకారం నడుచుకోవాలని ఎలాంటి అసభ్యకర నృత్యాలు బండ్లు ఎత్తు పెంచడం లాంటివి జరగకుండా చూడాలన్నారు ఈ జాతరకు జబర్దస్తీ ప్రోగ్రాం ఉన్నందువల్ల జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు అధికసంఖ్యలోపాల్గొంటారు కనుక పోలీసుల చట్టాల ప్రకారమే ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎస్సై సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లూరు సర్పంచ్ నజీర్ కొత్తపల్లి సర్పంచ్ లక్ష్మారెడ్డి పొండాడి సర్పంచ్ ముసల్ రెడ్డివండాడిమాజీ సర్పంచ్ వెంకట రామిరెడ్డి మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి బాబు బాబు రెడ్డిఏవో కొండారెడ్డి వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ ఏఎస్ఐ రఘురా మయ్య పోలీసులు చిరంజీవి కిరణ్ కృష్ణ గ్రామాల ప్రజలు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వమే ఆమె ఆశయం : ముక్కా వరలక్ష్మమ్మ



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో దానధర్మాలు చేయడంలో ఆమెకు ఎవరు సాటి రారని రైల్వే కోడూరు టిడిపి కూటమి నాయకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఒక ముఖ్య సంఘటనలు ఏవైనా జరిగితే వేగవంతంగా స్పందించి వారికి న్యాయం చేయడంలో ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ రూటే వేరు. ఇటీవల కాలంలో దళితవాడలోను గిరిజన వాడల్లోనూ ఆమె చేస్తున్న సేవలు మరువు రానివని రైల్వేకోడూరు ప్రజలు ముఖ్యంగా ఆమె దాతృత్వాన్ని చాటుకుంటున్నారని కొంతమంది నాయకులు కొనియాడుతున్నారు. మంగళవారం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని శెట్టిగుంట ఓబులవారిపల్లి మండలం ఐలరాజు పల్లి గ్రామాలలో పేద కుటుంబాలు చితికి పోయిన సందర్భంలో సమాచారం తెలుసుకున్న ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ హుటాహుటిన బాధిత కుటుంబాల దగ్గరికి వెళ్లి తమ వంతు సాయాన్ని అందజేసి ఆమె ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ప్రస్తుత కఠిన దారిద్రాన్ని దృష్టిలో ఉంచుకొని పేదలకు సేవ చేయాలనే దృక్పథంతో వారి కుటుంబాలకు తమ వంతు సాయంగా కొంత నగదును అందజేశారు. ముఖ్యంగా ఎంతోమంది ధనికులు నియోజకవర్గంలో ఉన్న పేదరికం గుర్తించి వారికి సేవ చేయాలనే ఆలోచన రాకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అయితే ప్రస్తుతం ముక్కా రూపానంద రెడ్డి కుటుంబం పేదరికం అణిచివేయాలనే ఒక దృక్పథంతో పేదలకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతోమందికి సహాయసహాకారాలు అందించడం వారి కుటుంబానికి సొంతం. గత ఐదు సంవత్సరాలుగా రాజకీయాలలో రాణిస్తూ ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఉన్నదాంట్లోనే సర్దుకుని పోయే సద్గుణాలతో తమ వంతు నిరుపేదలకు రూపానంద రెడ్డి ట్రస్టు ద్వారా అందరికీ సేవ చేయడం కొంతమందికి కంటి పరీక్షల ద్వారా కంటి అద్దాలను ఆపరేషన్లను ఉచితంగా చేయడం వారి మృదు స్వభావం నియోజకవర్గ ప్రజలకు తెలియజేసి తమ సేవను అందరికీ సేవ చేయాలనే ఒక చక్కటి ఉద్దేశంతో ఐదు మండలాలలో తిరుగులేని సేవ గుణాలను అందరికీ పంచడంలో ముక్కా రూపానంద రెడ్డి , ముక్కా వరలక్ష్మమ్మవారికుటుంబ సభ్యులు వారి సేవా గుణాలకి రైల్వేకోడూరు ప్రజలకునిత్యంఅందుబాటులోఉంటూవారిసేవలనునిత్యం అందజేస్తున్నారు, అనడంలో ఎటువంటి సందేహం లేదు. భవిష్యత్తులో ముక్కా రూపానందరెడ్డిట్రస్ట్ మరిన్ని ఉచిత సేవా గుణాలను అందజేయడంలో వారికి వారే సాటి అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.


# సిసి రోడ్లు పనులు ప్రారంభించిన బిసి రాష్ట్ర కార్యదర్శి పురం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని బండ్ల వంకలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ పది లక్షల రూపాయల వ్యయంతో బండ్ల వంకలో సిసి రోడ్లు పనులు ప్రారంభించారు.పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులు కల్పిస్తూ ప్రత్యేక చొర చూపిస్తున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అవకాశ మొచ్చినప్పుడల్లా అసెంబ్లీలో ప్రతిసారి పీలేరు నియోజకవర్గం అభివృద్ధి,రాష్ట్రవ్యాప్తంగాపంచాయతీ కార్మికులుఎదుర్కొంటున్నసమస్యలు, వారి కష్టాన్ని గుర్తించితన గళాన్ని వినిపిస్తున్నార న్నారు. పీలేరుపట్టణమేకాకుండానియోజకవర్గ పరిధిలోఅన్నిచోట్లఅన్ని రకాలుగా అభివృద్ధికి సహాయసహకారాలందిస్తూకృషిచేస్తున్నారని ఆయనఅన్నారు.టిడిపినాయకులు ఖాదర్, అశోక్, ఎస్టినాయకులుసురేష్,షరీఫ్,అంజి, కార్యకర్తలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

– బిజెపి రూరల్ మండల అధ్యక్షులు టి.వెంకట్రమణా రెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు తరికొండ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని టేకులపాళ్యం నందు బిజెపి బూత్ స్థాయి కమిటీ సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామిగా ఉందన్నారు.ప్రధాన నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి లబ్ధిదారులకు వర్తించేవిధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పీఎం కిసాన్,ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో భారతీయ జనతా పార్టీని పటిష్టం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణా రెడ్డి,గంధర్వరెడ్డి,శ్రీకాంత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం కావించండి : కొరముట్ల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పటటణంలో వై ఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి , రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జీ మాజీ శాసన సభ్యులుకొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం ఏడు గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎనిమిది గంటలకు ప్రతి ఒక కార్యకర్త,వైయస్ఆర్ అభిమానులు పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి జిల్లా రాయచోటి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువత పోరు కార్యక్రమానికి బయల్దేరారుతారు, కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్నటువంటి, వైస్సార్సీపీ కార్యకర్తలు ప్రతి ఎంపీపీలు వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు ఉపసర్పంచులు, ఎంపీటీసీలు వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు డైరెక్టర్లు మండల కన్వీనర్లు, యువకులు మహిళలు, తదితరులుపాల్గొని విజయవంతం చేయవల సిందిగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

## జిల్లా ఇంఛార్జి మంత్రిచే అవార్డు అందుకోవడం తన బాధ్యతను పెంచింది

– ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కార్యక్రమాలు చేపడతామని రేణుక స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన రేణుక ఉత్తమ మహిళా అవార్డును అందుకున్నారు.జిల్లా కేంద్రమైన రాయచోటిలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సొసైటీలో చేస్తున్న సేవా కార్యక్రమాలు, నిరుపేదలు, అనాథలు, వృద్ధులను గుర్తించి వారికి తన సహాయ, సహకారాలు అందిస్తున్న వారిని గుర్తించారు. ఇందులోభాగంగామదనపల్లికిచెందిన రేణుక గత అనేక సంవత్సరాలుగా తన డ్రైవింగ్ ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చి వారు వాహనాల నడిపేలా కృషి చేస్తున్నారు. అంతేకాకుండా పలు సేవాకార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు.ఈమె సేవలను గుర్తించి ప్రపంచమహిళాదినోత్సవాన్నిపురస్క రించుకొని రాయచోటిలో జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,జిల్లాఎస్పీ విద్యాసాగర్ నాయుడు నుండి ఉత్తమ మహిళ అవార్డును అందుకున్నారు.ఈమెనుసన్మానించిమేమెం టోఅందజేశారు.రాష్ట్రమంత్రిచేతుల మీదుగా తాను అవార్డునుతీసుకోవడంఎంతోసంతో షాన్నిచ్చిందని,ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,మున్ముందుమరింతసేవా కార్యక్రమాలనుచేపడుతానని రేణుక స్పష్టం చేశారు.



## విద్యార్థులను యువతను మోసం చేసింది అప్పటి జగన్ ప్రభుత్వమే

తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉన్న విద్యార్థులను యువతను మోసం చేసింది అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం అని తెలుగు యువత మండల అధ్యక్షులు కొలిమి పకీరయ్య ఆరోపించారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో తెలుగు యువత పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు అధినాయకులు వాళ్ళ జాబ్ క్యాలెండర్ ఐదు సంవత్సరాలు పూర్తయింది కానీ ఏమి యువకులకు చేసింది లేదు. అప్పుడు లేని నిరుద్యోగత 9 నెలల అవుతుంది ఆయన పరిపాలన దక్షతతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా గ్రౌండ్ లెవెల్ నుంచి కష్టపడి పని చేస్తున్నారు. నిరుద్యోగులకు అలాగే 2014- 19 ఫీజు రీయింబర్స్మెంట్ పుష్కలంగా ఇచ్చారు.వైసీపీ నాయకులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ ప్రెస్మీట్లో ముందర వారు ఏదో ప్రజల కోసం ప్రజల పక్షాన చేస్తున్నారు కానీ చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వంతో సంబంధాలు కలిగి ఉండడం వల్ల ఎటువంటి ఆటంకం లేకుండా గ్రౌండ్ లెవెల్ నుంచి క్షుణ్ణంగా . చేసుకుంటూ వస్తున్నారు ఓటు వేసి ఓటు వేసి గెలిపించి ఈ అవకాశాన్ని 24 గంటలు ప్రజలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ఒక్కటి ఇక్కడ ప్రతి ఒక్కటి ఆలోచనతో ఎప్పుడు ఏమి చేయాలో ప్రతి ఒక్కటి గాడిలో పెట్టుకుంటూ ప్రజా ఓటర్ దేవుళ్ళు వీటన్నిటినీ గమనిస్తూ ఏమేమి చేస్తారో అది ప్రజలందరికీ తెలుసు ఇంకా ఏమి చేయాలో ప్రతి ఒక్కటి కూడా ప్రణాళికబద్ధంగా అన్యాయం కాకుండా అన్యాయం లేకుండా ఆయన టీంలో పని చేసే ప్రతి ఒక్క ఎమ్మెల్యే మంత్రికి కూడా విషయాన్ని తెలియపరుస్తూ ఎప్పటికప్పుడు రాష్ట్ర బాగోగులను ముందుకు తీసుకుంటున్నారు కావున అందరికీ మంచి జరిగే విధంగా ప్రతిక్షణం కుటుంబ ప్రభుత్వంతో సాధ్యమవుతుంది పరిశ్రమలు నిరుద్యోగులకు ప్రతి ఒక్కరికి కూడా న్యాయం జరుగుతుంది గత పాలకులు చేసిన కొన్ని తప్పిదాలను గాడిలో పెట్టడానికి కొంచెం సమయం పట్టింది అంతే తప్ప మిగతాదంతా కూడా సక్రమంగా జరుగుతూనే ఉంది ఎక్కడ గని అధికారులుప్రజలకుమమేకమై పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల నాయకులు సిద్దయ్య లాయర్, యూత్ కార్యదర్శి మండల కార్యదర్శి కంచర్ల రామాంజనేయులు, తెలుగు యువత సభ్యులు నార కట్ల రమణ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి



**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ఆదేశాలతో నియోజకవర్గ జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి ఆధ్వర్యంలో నందలూరు మండల జనసైనికుల సమక్షంలో ఈ నెల 14న పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో అవిర్భావ సభ విజయవంతం అవ్వాలని ప్రత్యేక పూజలు జరిపించి ఆలయ ప్రాంగణంలో కూటమి నాయకుల మధ్య విడుదల చేశారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ లను ప్రజలలో తీసుకోబోయే విధంగా ఆటోలపై బస్టాండ్ కూడలిలో అతికిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, గంగధర్,హైస్కూల్ చైర్మన్ ఉపేంద్ర నియోజకవర్గ జనసేన నాయకులు కోలాటం హరికిష్ణ,మస్తాన్ రాయల్,మండెం రాము,డాల,రత్నం, వినయ్,ప్రతాప్,పెంచలయ్య,మురళి,నాగరాజు జనసైనికులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడి కారు దహనం పిరికిపందల చర్య

– రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడి కారు దహనం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మంగళవారం విజయ కుమార్ గౌడను ఆయన పరామ ర్శించి ధైర్యం చెప్పి మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా అసెంబ్లీ సమా వేశాలలో ఉన్నందున వెంటనే పరామర్శించి తగినవిధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని చెప్పారు.ప్రశాంతమైన పల్లెలలో ఇటువంటి సంఘ విద్రోహక చర్యలు విచారకరమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో హింస మంచిది కాదని దానికి చోటు లేదని ఇది పిరికిపందల చర్య అని దుయ్య బట్టారు.తర్వాత పోలీస్ స్టేషనుకి వెళ్లి అనుమానతుల మీద ఫిర్యాదు చేశారు. ఇందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులుకిషోర్‌కుమార్‌గౌడ్,తులసిప్రసాద్,రవి మాజీ కౌన్సిలర్లు రాధమ్మ, రాటకొండఉషారాణి పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, టిఎన్ఎస్ఎఫ్ యువత అధ్యక్షులు గండికోట గణేష్, ఇంజమ్‌వెంకట రమణ,మాజీసర్పంచ్‌రెడ్డప్ప,తెలుగుయువత అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,రామనారాయణరెడ్డి,పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు

టెన్త్ పరీక్షల ప్రత్యేకం

# 10కి 10 సాధించండి..!

**10వ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ. పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగావకాశాలలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 17వ తేదీ నుంచి తెలంగాణలో ఈనెల 21వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమౌతున్నాయి. ఈనేపధ్యంలో 10వ తరగతి విద్యార్థులకు 100% మార్కుల సాధన కోసం నిపుణులు అందిస్తున్న సూచనలు .......**

**100% మార్కుల కోసం మాథ్స్ టిప్స్**

- వందకు వంద మార్కులు నమ్మకంగా పొందగలిగే సబ్జెక్టు మ్యాథ్స్. విద్యార్థి జీవితంలో ఉన్నత విద్యలో సైతం మ్యాథ్స్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే చిన్నతనంలో మ్యాథ్స్‌పై పట్టు సాదిస్తే భవిష్యత్తు బంగారుమయం అవుతుంది. ప్రతి అంశం కాన్సెప్ట్‌ను ముందుగా నేర్చుకుని తరువాత లెక్కలను ఎక్కువ సార్లు సాధన చేయాలి.
- సూత్రాలు, సిద్ధాంతాలు, పద్ధతుల కోసం ఒక రిజిష్టరు పెట్టుకోవాలి.ఎక్కువసార్లు సాధన (ప్రాక్టీస్) చేయాలి.
- సులభమైన సమస్యలు ముందు సాధించాలి.
- గడచిన సంవత్సరం ప్రశ్నాపత్రాలను బాగా సాధించి, ఏ టాపిక్ నుండి ఎక్కువ సమస్యలు వస్తున్నాయో గుర్తించాలి.

**ఫిజికల్ సైన్స్**

- పి.యస్.లో పాఠాలను అధ్యయనం చేసేటపుడే నిజ జీవిత అంశాలతో అన్వయం చేసుకుంటూ చదివితే బాగా గుర్తుంటాయి. పరీక్షలో సైతం సులభంగా రాయవచ్చు.
- పటాలను బాగా ప్రాక్టీసు చేయాలి.రసాయన శాస్త్రంలో సమీకరణాలను గుర్తుంచుకోవాలి.
- నూటికి 95 మార్కుల కంటే ఎక్కువ రావాలంటే టెక్స్ట్ బుక్ కూలంకషంగా చదవడం, నోట్సు తయారు చేసుకొని పకడ్బందీ ప్రణాళికతో చదవటం తప్పనిసరి.
- పరీక్షలలో మంచి దస్తూరికి ప్రాధాన్యం ఉంటుంది.
- మార్జిన్‌ను ఎడమప్రక్కన ప్రశ్న నెంబరు, కుడిప్రక్కన పాయింట్ నెంబరు రాస్తే బాగుంటుంది.

**బయాలజీ**

- ప్రశ్నాపత్రం జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు చదవాలి. కంగారుగా చదవకూడదు. ప్రశాంతంగా ఉండాలి. చదివేటప్పుడు,ఆ ప్రశ్నకి రాయాల్సిన జవాబుని కన్ఫమ్ చేసుకున్నాక వ్రాయాలి.
- ప్రశ్నలు, అన్నీ ఆన్సర్ చేయాలంటే తప్పనిసరిగా టెక్స్ట్ బుక్ చదవాలి.
- ప్రతి లెసన్‌లో ఉన్నటువంటి ఎక్స్‌పరిమెంటల్ ప్రశ్నలు, డయాగ్రమ్ బేస్డ్ ప్రశ్నలు తప్పనిసరిగా నేర్చు కోవాలి. సులభంగా పాస్ అవడానికి అవకాశం ఉంటుంది.
- డయాగ్రమ్స్ నీట్‌గా వేయాలి. వాటికి భాగాలు కరక్ట్‌గా లేబుల్ చేయాలి. ఎప్పుడయితే డయాగ్రమ్ కరక్ట్‌గా ఉంటుందో, దానికి సంబంధించిన మాటర్‌ని సరిగ్గా చూడకుండానే మార్క్ పడే అవకాశం ఉంది.
- కొన్ని లెసన్స్‌లో ఉండే "ఫ్రికాషనరీ క్వశ్చన్స్, శ్లోగన్స్, ప్రశ్నలు అడగటం" అనేవి లేకుండా ప్రశ్నాపత్రం ఉండదు. కాబట్టి వీటిలో ఏమీ వదలకుండా చదవాలి.
- పట్టికలో కొంత సమాచారం ఇచ్చి వాటిని ఆధారంగా చేసుకొని ప్రశ్నలు వస్తున్నాయి. ఇలాంటి వాటివలన మార్కులు సులభంగా వస్తాయి. ఎందుకంటే వాటి జవాబులు అక్కడే ఉంటాయి. కాబట్టి కన్ఫ్యూజ్ అవకుండా ఒకటికి రెండుసార్లు వాటిని చదివి జవాబు రాయాలి.
- టెక్స్ట్‌బుక్‌లో తెలిపిన సైంటిస్టులు, వారి ఇన్వెన్షన్స్ మరియు డిస్కవరీలు చూసుకోవాలి.

**English**

- vocabulary, comprehension, one word substitute, parts of speech, direct and indirect speech, active voice-passive voice, pharasal verbs, letter writing, unknown passage మొదలైన అంశాలపై దృష్టి సారించాలి.
- పాఠం చివరలో ఉండే ప్రశ్నలపై దృష్టి సారించాలి. ఆపాఠం సారాంశాన్ని క్లుప్తంగా సొంతమాటలలో రాసుకోవాలి.
- ఆంగ్ల సాహిత్యంలోని అన్ని అధ్యాయాలు, ఆంగ్ల వ్యాకరణం మరియు పఠన గ్రహణ విభాగాలను కవర్ చేసే వివరణాత్మక అధ్యయన ప్రణాళికను రూపొందించండి.
- మీ పదజాల నైపుణ్యాలను పెంచుకోవడానికి, ఇంగ్లీష్ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, బ్లాగులు మొదలైన వాటిని చదవడానికి ప్రయత్నించండి.

**తెలుగు**

- తెలుగును మాతృ భాషేకదా అని తేలికగా తీసుకో వద్దు. పద్య,గద్య భాగాలతో పాటు వ్యాకరణం పై శ్రద్ధ వహించటం ద్వారా తెలుగులో పూర్తి మార్కులు సాధించవచ్చు.
- పద్యాలు, ప్రతిపదార్థాలు నేర్చుకోవాలి. కంఠస్థ పద్యాలు నేర్చుకోవాలి.
- అపరిచిత పద్యాలు - అర్థవంతంగా చదవాలి.
- కవి పరిచయాలు, పద్యభాగం కలిగిన పాఠాల నుండి నేర్చుకోవాలి. ప్రక్రియలు గద్యభాగం కలిగిన పాఠాల నుండి నేర్చుకోవాలి.
- ఉపవాచకంలోని పాత్ర స్వభావాలు నేర్చుకోవాలి.
- లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రశ్నావళి పట్ల అవగాహన కలిగివుండాలి.

వ్యాకరణాంశాలు అన్నీ పాఠ్యాంశాలకు సంబంధించినవి, పాఠ్య పుస్తకం చివర ఉన్న అంశాలు నేర్చుకోవాలి. (అలంకారము, గణవిభజన, అర్థాలు, పర్యాయపదాలు, ప్రకృతి-వికృతులు, సంధులు, సమాసాలు, జాతీయాలు గుర్తించడం,ఆధునిక వచనం, వాక్యాల భేదాలు)

- ప్రశ్నాపత్రాన్ని బాగా చదివిన తర్వాతే రాయడం ప్రారంభించాలి.ప్రశ్న నెంబరు తప్పక వేయాలి.
- బాగా తెలిసిన జవాబును ముందుగా ప్రారంభించాలి.
- చేతి వ్రాత చక్కగా ఉండే విధంగా చూసుకోవాలి. అక్షరదోషాలు లేకుండా జాగ్రత్త పడాలి.

**హిందీ**

- టెక్స్ట్ బుక్ రీడింగ్‌ను తప్పనిసరిగా చేయాలి.
- టెక్స్ట్‌బుక్‌లో లెసన్స్ చివర ఉన్న వ్యాకరణాంశాలను (భాషా కీ బాత్) బాగా సాధన చేయాలి.
- ఏదైనా సమాధానం తెలియని ప్రశ్నకు ఒకటికి రెండు సార్లు మళ్ళీ ప్రశ్నను చదివి సమాధానం వ్రాయటానికి ప్రయత్నించాలి, అంతేగాని ఆ ప్రశ్నకు సమాధానం తెలియలేదని ఆందోళన చెందకూడదు.
- సారాంశ్ వ్రాసేటపుడు కవి పరిచయ్ తప్పని సరిగా వ్రాయాలి.వ్యాసం (నిబంధ్) వ్రాసేటపుడు సైడ్ హెడ్డింగ్స్ ను తప్పనిసరిగా పెట్టాలి.
- వ్యాకరణాంశాలను దోషాలు లేకుండా వ్రాయాలి.
- కవి పరిచయ్ వ్రాసేటపుడు 'కవి కా నామ్, కాల్, రచనాయే, విశేషతా'ను తప్పనిసరిగా నేర్చుకొని సాధన చేయాలి.
- ఉపవాచకం ప్రశ్నలను తప్పని సరిగా చదవాలి.
- 'పత్ర లేఖన్' వ్రాసేటపుడు స్థాన్, దినాంక్, సంబోధన్, పతా'ను తప్పని సరిగా రాయాలి.
- 'తత్సమ్, తద్భవ్, ముహావరా,సమాస్, క్రియా విశేషణ్'లను బాగా నేర్చుకొని సమాధానాలు ప్రశ్నలోనే ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా గమనించి పెట్టాలి.

**సాంఘికశాస్త్రం**

- సాంఘికశాస్త్రంలో స్లోగన్స్ లేదా నినాదాలతో కూడిన ప్రశ్నలు, ఫుల్‌ఫామ్స్ లేదా అబ్రివియేషన్స్ సంబంధించిన ప్రశ్నలు బాగా చదవాలి.
- ఒకమార్కు ప్రశ్నకు రెండు పాయింట్స్, రెండు మార్కుల ప్రశ్నకు 4 పాయింట్స్, నాలుగు మార్కుల ప్రశ్నలకు 6 నుండి 8 పాయింట్స్, ఎనిమిది మార్కుల ప్రశ్నలకు 10 నుండి 12 పాయింట్స్ రాయాలి.
- జవాబులను పాయింట్స్ వారీగా వ్రాస్తే మంచి మార్కులు వస్తాయి.
- మ్యాప్ పాయింట్ ద్వారా 11 నుండి 12 మార్కులు సాధించవచ్చు.
- సమకాలీన అంశాలతో కూడిన ప్రశ్నలను బాగా చదవాలి. ఉదాహరణకు జనాభా, పర్యావరణం, గ్లోబల్ వార్మింగ్ మొ॥వి.



## 10వ తరగతి విద్యార్థులకు నిపుణులు అందిస్తున్న సూచనలు

- పదవ తరగతి పరీక్షల టైం టేబుల్‌ను పరిశీలించి వివిధ సబ్జెక్టులకు సొంత స్టడీప్లాన్ తయారు చేసుకోండి. ప్రణాళికా బద్ధంగా ప్రిపేర్ కండి.
- ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాక చదవండి. తెల్లవారు ఝామున 4.30 లకు నిద్ర లేవండి.
- పరీక్ష ముందు రివిజన్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వండి. ఈ సమయంలో కొత్త అంశాల జోలికి వెళ్లకండి.
- మీకు ఎదురయ్యే అన్ని సందేహాలను ఉపాధ్యాయులతో మాట్లాడి నివృత్తి చేసుకోండి.
- విద్యార్థులు హాల్ టికెట్లో పేరు, పుట్టిన తేదీ, ఫోటో తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలి, ఏదైనా తప్పు ఉంటే మీ స్కూలు హెడ్మాస్టర్ గారి ద్వారా సరి చేయించుకోవాలి.
- పరీక్షల సమయంలో సాత్విక ఆహారం తీసుకోవాలి. మసాలాలను, మాంసాహారాన్ని సాధ్యమైనంత వరకు మానివేయాలి.
- పరీక్షలకు మందురోజు పరీక్ష కేంద్రాన్ని ఒకసారి సందర్శించండి. తద్వారా పరీక్ష రోజు పరిసరాలు అలవాటౌతాయి.
- పరీక్ష ముందురోజు రాత్రి తగినంత (6 గంటలు) నిద్ర పోవాలి.
- పరీక్ష కేంద్రానికి కనీసం అరగంట ముందుగా చేరుకోవాలి.
- ప్రశాంతంగా పరీక్ష హాలు లోకి చిరునవ్వుతో వెళ్ళండి.
- ఉపాధ్యాయులు (Invigilators) చెప్పే సూచనలు గమనించండి.
- జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి.
- ప్రశ్నాపత్రం తీసుకున్న వెంటనే జవాబులు రాయకుండా ప్రశ్నాపత్రాన్ని బాగా చదవాలి.
- బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా రాయండి.
- తప్పులు,కొట్టివేతలు లేకుండా రాయండి.
- జవాబులు రాసేటప్పుడు, ప్రశ్న నెంబరు, సెక్షన్ రాయండి.
- జవాబు అవ్వగానే గీత కొట్టండి.
- ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా రాయండి.
- చివరకు, తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చేయండి.
- జవాబులను పాయింట్స్ వారీగా రాస్తే మంచి మార్కులు వస్తాయి.
- పేపర్లో సమాధానాలను చక్కని దస్తూరి తో రాయాలి ప్రశ్నపూర్తిగా చదివిన తర్వాతే సమాధానం రాయాలి. జవాబులలో ముఖ్యాంశాలను హైలెట్ చేయండి.
- చక్కని దస్తూరితో మొదటి నుండి చివరి వరకు ఒకే రకంగా రాయాలి. పరీక్ష రాయడం పూర్తి అయిన తరువాత మళ్ళీ ఒకసారి సరిచూసుకోవాలి.
- గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలండి స్ట్రెస్ మొత్తం వెళ్ళిపోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి.
- చివరి 15 నిముషాలు రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.
- జరిగిన పరీక్షలలో ఏవైనా ప్రశ్న తెలియక రాయలేక పోయినా, పొరబాటున ఏదైనా తప్పు రాసినా దానినే పట్టుకుని వేళ్ళాడకండి. స్నేహితులతో దీని గురించి అసలు మాట్లాడకండి. తరువాత రాయవలసిన పరీక్ష పై దృష్టి సారించండి.
- పరీక్ష ముగిసిన తరువాత నేరుగా ఇంటికి వెళ్లి లంచ్ చేసి, ఒక గంట నిద్రించండి. తరువాత రాయవలసిన పరీక్ష రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్య లో 15 నిముషాలు గ్యాప్ ఇస్తూ చదవండి.
- బుద్ధిమంతులుగా ఉండండి. కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి.
- ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే అంతిమ విజయం మీదే .

# ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులకు ఆహ్వానం

**భారతదేశ ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్**



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** చట్టపరిధిలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులకు భారతదేశ ఎన్నికల కమిషన్ ఆహ్వానం పలికినట్లుగా భారత దేశ ఎన్నికల కమిషన్ డైరెక్టర్ అనుజ్ చందక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ గురించి ఈఆర్ఓ, డిఈఓ, సిఈఓ ల స్థాయిలో పరిష్కారం కాని ఏవైనా సమస్యలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి తమ సూచనలను ఏప్రిల్ 30, 2025 నాటికి ఇవ్వవచ్చని తెలిపినట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు జారీ చేసిన లేఖలో, చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి, వివిధ పార్టీల అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ సభ్యులతో అందరికీ అనుకూలమైన సమయంలో చర్చలు జరపాలని కమిషన్ భావించిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.గత వారం దేశంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో జరిగిన సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల సీఈవోలు డిఇఓలు మరియు ఈఆర్ఓ లను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా చర్చించాలని అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను పరిష్కరించాలని, మార్చి 31, 2025 నాటికి తీసుకున్న చర్యల నివేదికను కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ మరియు రాజ్యాంగం అమలులో రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 , 1951బీ ఓటర్ల నమోదు నియమాలు, 1960బీ ఎన్నికల నియమాల నిర్వహణ, 1961బీ గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్లు మరియు హ్యాండ్‌బుక్‌లు ( ఈఎస్ఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి) స్వేచ్ఛగా మరియు నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక ఎన్నికల ప్రక్రియను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లుగా రాజకీయ పార్టీలకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారని తెలిపారు.


# అవగాహనతోనే టిబి లేని సమాజ నిర్మాణం సాధ్యం

**– ఆరోగ్య విద్యాధికారి ఎం.రఫీ,టిబి పర్యవేక్షకులు ప్రభాకర్ వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టిబి లేని సమాజ నిర్మాణం అవగాహనతోనే సాధ్యమని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మరియు టిబి పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు టిబి వ్యాధి నివారణకుగాను అవగాహనా మాసోత్సవాలలో భాగంగా మదనపల్లి పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల మరియు హెూప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళ వారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు,రోజు రాత్రిపూట జ్వరం రావడం,ఛాతిలో నొప్పి,గస, ఆయాసం,నీరసం,బరువు తగ్గడం,ఆకలి లేక పోవడం,గళ్ళ పడటం ,రక్తం చక్కలు గళ్ళలో కనిపించడం వంటి లక్షణాలు ఉంటే టిబి వ్యాధి అని అనుమానించి ఆశాకార్యకర్తను సంప్రదించి ప్రభుత్వ అస్పత్రిలో గళ్ళ పరీక్షలు చేయించాలని సూచించారు.టిబి వ్యాధి ఒకరి నుండి మరొకరికి నోటి తుంపరలు ద్వారా వ్యాపిస్తుందని,ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు మందులు డాట్స్ ఆధ్వర్యంలో తినాలన్నారు.చికిత్స కాలంలో రోగికి ప్రధానమంత్రి పోషణ అభియాన్ పథకం కింద వేయి రూపాయలు మంచి పౌష్టికాహారం తీసుకోవడానికివారిఖాతాలోజమచేయడంజరుగుతుందన్నారు.అనంతరం నినాదాలుచేస్తూఅవగాహనర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు లక్ష్మి నారాయణ,విజయలక్ష్మి,టీబి విభాగం సిబ్బంది శాంతి,వనజ కుమారి,సుశీల,తరుణ్ ఆరోగ్య సిబ్బంది నరసమ్మ, మమత,ధనలక్ష్మి ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# 14వ తేదీన పిఠాపురంలో జరుగుతున్న ఆవిర్భావ సభను జయప్రదం చేయండి




**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం జనసేన పార్టీ కార్యాలయం నందు వర్ధన్న ప్రసాద్ ఆధ్వర్యంలో మార్చి నెల 14వ తేదీ పిఠాపురంలో జరుగుతున్న ఆవిర్భావ సభను జయప్రదం చేయవలసిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కోరడమైనది. ఈ కార్యక్రమంలో అవసాని మహేష్, శివయ్య, పసుపులేటి సుబ్బయ్య, కుప్పాల శ్రీహరి, మేడ సుబ్బ రాయుడు, కుప్పాల మల్లికార్జున , దక్షిణపు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# పేదవాడికి అందుబాటులో లేని నిత్యవసర సరుకుల ధరలు



**చిట్వేలు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నేడు చిట్వేలి మండలంలో గ్రామ గ్రామాన భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు ఒక విధంగా సంక్రాంతి పండగ వచ్చింది అంటే పేదవాడి నడ్డి విరిగినట్టేనని ప్రజలు చర్చించుకుంటున్నారు ఒకప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న కానుక పేరుతో పేదవారికి కొంచెం ఊరట కలిగించే వారని నేడు ఆ పరిస్థితి లేకపోవడం పేదవారికి అది ఇబ్బందికరంగా పరిమళించింది కారణం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి పండుగ జరుపుకోవాలని అంటే ఆ కుటుంబం దగ్గర పదివేల రూపాయలు పైచిలుకు ఖర్చు వస్తుంది ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతిరిగిపేదవారికిముఖ్యంగా పండుగకు ఇంతకుముందు ఇస్తున్నట్లుగా తిరిగి ఆ పథకం కొనసాగించాలని పేద ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ముఖ్యంగా తూనికలు కొలతల శాఖ వారు సాధ్యమైనంత వరకు ధరలు అదుపు చేయడానికి ప్రయత్నించాలిప్రభుత్వాలుప్రత్యేక కార్యచరణ చర్యలుతీసుకోవాలిఅనిప్రజలు కోరుచున్నారు

# 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి

**డేగల మహేశ్వర జనసేన సీనియర్ నాయకులు**



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం నారాయణరాజు పాడులోనివాసం ఉంటున్న డేగల మహేశ్వర గత ఎనిమిదిసంవత్సరాల నుంచి జనసేన పార్టీ కోసం కృషి చేస్తూ నాయకుడిగా పనిచేస్తున్నటువంటి మహేశ్వర తెలియజేయడమేమనగా, కులమత వర్గాలు లేకుండా అందర్నీ కలుపుకొని గ్రామస్థాయిలో పంచాయతీ స్థాయిలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఒక్కనాయకుడిని కలుపుకొని పోవాలిఅని తెలియజేస్తున్నాను, ప్రతి ఒక్క జనసైనికుడికి గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను. జనసేనమార్చి 14వ ఆవిర్భావ దినోత్సవానికి రండి తరలిరండి విజయోత్సవానికి మీ సహకారం కృషి చేస్తూ ఆనందంగా జరుపుకుందాం రండి అని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది జనసేన సీనియర్ నాయకుడు డేగల మహేశ్వర పిలుపునిచ్చారు.

# కోడూరు ఎంపీడీవో ఆఫీస్ సభా ప్రాంగణంలో జాబ్ మేళా

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చదువుకున్న ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో తెలుగు దేశం సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ ప్రసాద్ చిట్వేల్లి ప్రాంతానికి చెందిన యువ పారిశ్రామికవేత్త నరేష్ ఆధ్వర్యంలో మహర్షి అభ్యుదయ సేవా సంస్థ సహకారంతో తెలుగుదేశం పార్టీ పెద్దల ఆశీస్సులతో కోడూరు ఎంపీడీవో ఆఫీస్‌ప్రాంగణమునందు12వ తేదీ ఉదయం 9 గంటల నుండి2 గంటల ముందుకుజాబ్ మేళా జరుగును అని మాదినేని నరేష్ కుమార్ తెలియజేశారు ఇంటర్ డిగ్రీ డి ఫార్మసీ బీటెక్ చదువుకున్న వారు సద్వినియోగం చేసు కోవాల్సిందిగా కోరారు

